నేతన్నల సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల చేయ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, దార్ల సందీప్

- కేకే మహేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ సీనియర్ నేత రామ్మోహన్ సవాల్
- ప్రెస్‌మీట్‌లు పెట్టి కేటీఆర్‌ను విమర్శించడం మానుకోవాలని సూచన

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 28 : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, నేతన్న సంక్షేమానికి ఏం చేస్తావో శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ సవాల్ విసిరారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలు చూసి చలించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రూ.50లక్షలు అందించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.3,200కోట్లతో బతుకమ్మ చీరల పథకాన్ని అందించారన్నారు. వస్త్ర పరిశ్రమకు వెన్నుదన్నుగా నిలిచిన బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. పెద్దూరులో అపెరల్ పార్క్‌లో వెయ్యి మందికి పైగా మహిళలు ఉపాధి పొందుతున్న మాట వాస్తవం కాదా చెప్పాలన్నారు. వర్క్ టూ ఓనర్ షెడ్లకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి ప్రారంభించడం తెలియదా అని ప్రశ్నించారు. శని, ఆది వారాల్లో సిరిసిల్లకు రావడం ప్రెస్‌మీట్‌లు కేటీఆర్‌ను విమర్శించడం తప్పా చేసిందేమిలేదన్నారు. పద్మశాలీలను అవమానించడమే తెలిసిన వ్యక్తికి.. అభివృద్ధి గురించి ఏం తెలుస్తుందన్నారు. గతంలో పాపుడాలు అమ్ముతున్నారా.. నిరోధ్‌లు అమ్ముతున్నారా అని నేతన్నలను విమర్శలు చేశాడని.. నిన్నటికి నిన్న ప్రెస్‌మీట్‌లో సిరిసిల్ల ప్రజలు హూలెగాళ్లు అని అనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఇష్టానుసారంగా మాట్లాడితే సిరిసిల్ల ప్రజలు చూస్తూ ఊరుకోబోరన్నారు. దమ్ముంటే రండి.. మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధిపై మాట్లాడేందుకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నాయకుడు దార్ల సందీప్ మాట్లాడుతూ, మాజీ మంత్రి కేటీఆర్ పద్మశాలీ సమాజానికి ఏం చేశాడని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనన్నారను. మరోసారి కేటీఆర్‌పై విమర్శలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో గెంట్యాల శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, గుండ్లపల్లి పూర్ణచందర్, ఒగ్గు రాజేశం, బుర్ర మల్లికార్జున్, సబ్బని హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చేసిందేమీలేక విమర్శలు

- మాటలు కాదు.. అభివృద్ధి చేసి చూపించాలి
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణహరి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 28: రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ఏం లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి విమర్శించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యక్తిగత విమర్శలను తిప్పుకొడుతూ శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని కోరిన ఆగయ్యపై వ్యక్తిగత విమర్శలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సిరిసిల్ల ఓటర్లను హౌలెగాల్లని అనడం.. స్థానిక కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిపై విమర్శలు చేయడం వారి అభద్రతా భావానికి నిదర్శనమన్నారు. మాటలు కాదు.. అభివృద్ధి చేసి చూపించాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు అందె సుభాష్, గుండారపు కృష్ణారెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, ఎడ్ల సందీప్, అఫ్సరున్నీసా, ఎన్గందుల అనసూయ, పందిళ్ల పరశురాములు, అజ్మీరా తిరుపతినాయక్, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 28 : సిరిసిల్లలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ డిమాండ్ చేశారు. పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో రీసర్వే చేయించి, అనర్హులను తొలగించాలన్నారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల బీ.వై నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వచ్చి పది మాసాలు అవుతున్నా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లలో నిర్మాణం పూర్తయిన దాదాపు 250 ఇండ్లు పంపిణీ చేయకుండా అలాగే నిరుపయోగంగా ఉన్నాయని, అవి అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, నక్క దేవదాస్, నల్ల బాబు, కోడం శివ, కోసరి సత్యనారాయణ పాల్గొన్నారు.

మానేరు వాగుపై నిలిచిన మట్టి రోడ్డు మరమ్మతులు

మూడు కిలోమీటర్లకు.. ముప్పు తిప్పలు

- కలెక్టర్ ఆదేశించినా ఆగిన మరమ్మతులు
- నాలుగింతల దూర భారంతో ఇబ్బందుల్లో ప్రయాణికులు

గంభీరావుపేట, సెప్టెంబర్ 28 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గంభీరావుపేట-లింగన్నపేట వాగుపై తెగిన మట్టి రోడ్డును వారం రోజుల్లో పూర్తి చేయాలని 15 రోజుల క్రితం కలెక్టర్ ఆదేశాలిచ్చినా అధికారులు మాత్రం రోడ్డును అందుబాటులోకి తీసుకరాలేదు. కలెక్టర్ ఆదేశాల మేరకు.. గుత్తేదారు నాలుగు రోజులు నామ మాత్రంగా మట్టి పోసి మధ్యలో పనులు నిలిపివేశారు. గంభీరావుపేట-లింగన్నపేట మధ్య 3 కి.మీ దూరం ఉండగా, రోడ్డు తెగిపోవడంతో తిరిగి నర్మాల మీదుగ వెళ్లడానికి 12 కి.మీ అవుతున్నది. నాలుగింతల దూర బారంతో గత 25 రోజులుగా ప్రాంత ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

పంచాయతీల్లో ఓటర్ల తుదిజాబితా

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 28 : పంచాయతీ కార్యాలయాల ఆవరణలో ఓటర్ల తుది జాబితాను ఉంచినట్లు ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. శనివారం తుది జాబితాపై వివరాలు వెల్లడించారు. ఈ నెల 14 నుంచి 21 తేదీ వరకు తాత్కాలిక జాబితాలో అభ్యంతరాలు స్వీకరించి, 22 నుంచి 27 వరకు అభ్యంతరాలపై విచారణ చేసి, తుది జాబితాను తయారు చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఎంపీవో జోగం రాజు, సిబ్బంది ఉన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 28 : భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లారపు ప్రశాంత్, మల్లారపు అరుణ్‌కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం షహీద్ భగత్ సింగ్ జయంతి నిర్వహించారు. స్థానిక కార్యాలయం వద్ద భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెండేల ఆదిత్య, సామల్ల సాయి భరత్, కడారి శివ, డీవైఎఫ్ఐ నాయకులు వంశీకృష్ణ, రుద్రప్రసాద్ పాల్గొన్నారు.

మధులతకు చెక్కు అందజేత

వీర్నపల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని బావుసింగ్‌నాయక్ తండా పరిధి గోన్యానాయక్‌తండాకు చెందిన బాదవత్ మధులతకు పాట్నా ఐఐటీలో సీటు సాధించినప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో ఇంటి వద్దనే ఉంటున్నది. ఈ విషయం సోషల్ మీడియాలో ప్రచారం కాగా, సీఎం కార్యాలయ సిబ్బంది స్పందించిన విషయం తెలిసిందే.. రెండు నెలల కిందనే సచివాలయంలో ఎస్టీ కమిషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్, అధికారులు తక్షణ సాయం కింద రూ. 1.80 లక్షల మంజూరు చేశారు. చదువు పూర్తయ్యే వరకు అండగా ఉంటామని సీఎం రేవంత్ ఎక్స్ (ట్విట్టర్)లో తెలిపారు. దీంతో సీఎం సహాయనిధి నుంచి రూ. 2.17 లక్షలు మంజూరు కాగా, మధులత కుటుంబ సభ్యులకు తహసీల్దార్ మారుతీరెడ్డి శనివారం చెక్కు అందించారు. ఇక్కడ ఆర్ఐ ప్రవీణ్, స్థానిక నేతలు ఉన్నారు.

కాంట్రాక్ట్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 28: కాంట్రాక్టు వర్కర్స్, నాన్ పర్మినెంట్ ఎంప్లాయీస్ అందరినీ పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారి శ్రమను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాల్సినవసరం ఉందన్నారు. సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ అన్నల్‌దాస్ గణేశ్ ఉన్నారు.

నూతన నియామకం

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 28 : గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రచారకార్యదర్శిగా వేములవాడకు చెందిన జవాజీ అంజయ్యను నియమిస్తున్నట్లు రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని గౌడ ఐక్య సాధన సమితి కార్యాలయంలో అంజయ్యకు నియామక పత్రాన్ని అందజేసిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ అంజయ్య చేస్తున్న సేవలను గుర్తించి వారికి ఈ పదవి ఇచ్చారన్నారు. బత్తిని రమేశ్‌గౌడ్, కృష్ణ, అభిమన్యగౌడ్ పాల్గొన్నారు.

జ్వరంతో ఒకరి మృతి

రుద్రంగి, సెప్టెంబర్ 28 : జ్వరంతో రుద్రంగి మండల కేంద్రంలో గుగ్గిళ్ల శ్రీనివాస్ (35) శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుగ్గిళ్ల శ్రీనివాస్ వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. 5 రోజుల క్రితం కరీంనగర్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా, ఆరోగ్య పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు. శ్రీనివాస్ కు టుంబసభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేద కుటుంబానికి అండగా పోచమ్మ యూత్

ముస్తాబాద్, సెప్టెంబర్ 28 : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల మృతి చెందిన మల్యాల పోచవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, శనివారం బాధిత కుటుంబ సభ్యులను పోచమ్మ యూత్ సభ్యులు పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేశారు. ముస్తాబాద్ పోచమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కృష్ణవేణి టెక్నో స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 28 : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా శనివారం పట్టణంలోని కృష్ణవేణి టెక్నో స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేశ్,ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా వచ్చే పూలను అత్యంత భక్తితో పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ బతుకమ్మ వేడుకల్లో ఉందని అన్నారు. బతుకమ్మ , దసరా పండుగలపై విద్యార్థులు చేసిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలు బతుకమ్మ ఆడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఉపాధ్యాయులు తదితరులున్నారు.

B.Ed. (Admissions)
Few Management seats are available with affordable Fee at
Alexander B.Ed.College
Urdu, English, Telugu Medium in Mugdumpur, Karimnagar.
Cell: 86887 63015, 81794 85260

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-000
BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All
బిల్డింగ్ అమ్మబడును
★బోయినపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా 10 రూంలు గల బిల్డింగ్ అమ్మబడును. 3 రోడ్లు కలవు. వివరాలకు సంప్ర|| సెల్: 87903085014.
NTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

లోక్ అదాలత్‌లో కేసులు సత్వర పరిష్కారం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత

గాంధీ చౌక్, సెప్టెంబర్ 28 : లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా కేసులు సత్వరంగా పరిష్కారమవుతాయని సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కారం చేసుకుంటే డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 6172 కేసులు పరిష్కారమైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైశ్వాల్, జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్‌కుమార్, సృజన, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, లోక్ అదాలత్ మెంబర్ భాస్కర్, న్యాయవాదులు ఉన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత

యువత అవకాశాలను వినియోగించుకోవాలి : ప్రభుత్వ విప్

రుద్రంగి, సెప్టెంబర్ 28: యువత అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని రెడ్డిస్ ఫంక్షన్ హాల్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. జాబ్ మేళాలో హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాలకు చెందిన దాదాపు 12 కంపెనీలు స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఆది శ్రీనివాస్ ఆయా స్టాల్స్‌ను సందర్శించి, తదితర అంశాలపై ఆరా తీశారు. మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రుద్రంగి : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్

నేతన్నలకు అండగా ఉంటాం ప్రభుత్వ ..

వేములవాడ: నేతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని చేనేత సహకార సంఘం 91 వార్షికోత్సవ సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. చేనేత కార్మికులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ సమావేశంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, చేనేత జోళి శాఖ ఏడీ సాగర్, సభ్యులు పాల్గొన్నారు.

వస్త్ర పరిశ్రమకు సహకారం అందిస్తాం

సిరిసిల్ల టౌన్: ఆధునిక టెక్నాలజీతో ముందుకు వస్తే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం సిరిసిల్లలోని పద్మశాలీ కల్యాణ మండపంలో పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బతుకమ్మ చీరల బకాయిలు ఇప్పటికే రూ.197 కోట్లు విడుదల చేశామని, మరో రూ.4 కోట్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేసీఆర్ ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. పెండింగ్‌లో ఉన్న బతుకమ్మ చీరల బిల్లుల విడుదలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, ఏఎంసీ చైర్మన్ స్వరూప, తదితరులున్నారు.

స్వచ్ఛత పనులతో అందరికి ఆరోగ్యం

రుద్రంగి : స్వచ్ఛత పనులతో అందరికి ఆరోగ్యం అందుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ఆగా ఖాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విద్యార్థులు, నాయకులతో కలిసి ర్యాలీ తీసి స్వచ్ఛత హీ సేవపై ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో నటరాజ్, ఫౌండేషన్ ప్రతినిధులు సెల్వరాజ్, రమణి, ఎస్బీఎం సురేశ్, ఎంఐఎస్ కన్సల్టెంట్ ప్రేమ్, డీవై ఈఈ ప్రేమ్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో స్వచ్ఛ భారత్

గాంధీ చౌక్ : కోర్టు ఆవరణను శుభ్రం చేస్తున్న న్యాయమూర్తులు

గాంధీ చౌక్, సెప్టెంబర్ 28: సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో శనివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత ఇతర న్యాయమూర్తులు కోర్టు ఆవరణలోని పరిసరాలను శుభ్రం చేశారు. సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైశ్వాల్, జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్యదర్శి వెంకటి ఉన్నారు.

తంగళ్లపల్లిలో

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 28: తంగళ్లపలిలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛతా హీ సవ నిర్వహించారు. దీనిలో భాగంగా శనివారం గ్రామంలో అవగాహన ర్యాలీ తీశారు. అనంతరం లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో చెత్తతో పాటు ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగిస్తే అనర్థాలను వివరించారు.

వేములవాడ: స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా శనివారం వేములవాడ కోర్టు పరిసరాలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి న్యాయవాదులు కోర్టు సిబ్బందితో కలిసి కోర్టు పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలన్నారు.

వేములవాడ కోర్టులో మెగా లోక్ అదాలత్.. నేషనల్ లోక్ అదాలత్‌లో భాగంగా వేములవాడ కోర్టులో 539 కేసులు పరిష్కార మయ్యాయని జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి తెలిపారు. 100 రాజీ కాబడిన కేసులను, 439 పీటీ కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. రాజీయే రాజమార్గమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, ఏపీపీ విక్రాంత్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎంఈవో కు సన్మానం

చందుర్తి,సెప్టెంబర్ 28:చందుర్తి మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన వినయ్ కుమార్‌ను డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు బూర సదానందం బీ జితేందర్, జిల్లా నాయకులు వంగ తిరుపతి గుర్రం కృష్ణారెడ్డి, అంబటి శంకర్, మండల బాధ్యులు గుండబోయిన శ్రీనివాస్ , మహేశ్ శ్రీనివాస్, సురేశ్, అమృతలాల్, చక్రపాణి బానోత్ రాజు, జలెందర్ రెడ్డి,ఈగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేషనల్ వైల్డ్ లైఫ్ వీక్ దినోత్సవం

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 28: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గురుకుల డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో నేషనల్ వైల్డ్ వీక్ దినోత్సవాన్ని జరుపుకున్నట్లు ప్రిన్సిపాల్ పీఎస్ఆర్ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతరించిపోతున్న జంతువుల పాదముద్రల చిత్రాలను, జాతీయ పార్కుల రూట్‌మ్యాప్‌లను, తేనేటిగల పెంపకం, జంతు సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు ప్రాజెక్టుల పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు.

కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

చందుర్తి, సెప్టెంబర్ 28 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వేములవాడ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శరత్ కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 28 : మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మానకొం డూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహిళా క్యాంటిన్, పీఏసీఎస్ కార్యాలయం, తాళ్లల్లపల్లి గ్రామంలో నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తూ ఆర్థిక అభివృద్ధి పరిచేలా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించామన్నారు. అనంతరం తాళ్లల్లపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీ